ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

అవినీతికి ఆజ్యం
పోసేలా కాంగ్రెస్ ప్రకటనలు
భూములను కాజేసేందుకే కుట్రలు
రైతుకు పథకాలు
అందాలంటే ధరణి ఉండాల్సిందే..
అన్నదాతలను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు
చుక్కలు చూపిస్తామంటున్న రైతులు

'ధరణి'ని తీసేస్తే ఆగమే

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మబోమంటున్న కర్షకులు

రంగారెడ్డి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : వ్యవసాయ, భూ సంస్కరణల్లో భాగంగా సీఎం కేసీఆర్ జిల్లాలోని ప్రతి భూమి, రైతు వివరాలను 'ధరణి'లో నిక్షిప్తం చేశారు. ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏ పంటలు వేశారనే అంశాల ప్రకారంగా వ్యవసాయ శాఖ సర్వే చేసి ఆ వివరాలను 'ధరణి'తో లింకు చేసింది. రైతుల బ్యాంకు అకౌంట్ వివరాలనూ అనుసంధానం చేసి రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నది. రైతులకు ఎంత మొత్తంలో ఎరువులు కావాలో ప్రభుత్వం అంచనా వేసి కొరత లేకుండా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ చెబుతున్నట్లు 'ధరణి'ని తీసేస్తే.. భూములు, రైతుల వివరాలు ఉండవు. ఈ వివరాలే లేనప్పుడు ఎన్ని ఎరువులు కావాలో తెలియక ఎరువుల కొరత వస్తుంది. విత్తనాల కొరత కూడా వస్తుంది. రైతు బంధు బంద్ అవుతుంది. రైతు బీమా అమలు కూడా సాధ్యపడదు. భూములకు లెక్క పత్రం ఉండక ఎవరి భూమి ఎవరి పేరుపై ఉన్నదో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామాల్లో రైతుల మధ్య భూ తగాదాలు, గెట్ల పంచాయితీలు పెరిగిపోతాయి. ఈ పంచాయతీలతో పోలీస్ స్టేషన్లు, కోర్టులు చుట్టూ తిరిగే పరిస్థితి వస్తుంది. ఈ గొడవలతో రైతులు పొలాలను వదిలేసి, ఎవుసాన్ని పడావుగా పెట్టేసి మళ్లీ వలసలు వెళ్లే దుస్థితి వస్తుంది. ఏ ప్రతిపక్ష పార్టీ అయినా అధికారంలోకి వస్తే రైతులు బాగుండేలా నిర్ణయాలను ప్రకటిస్తుంది. కానీ.. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇందుకు విరుద్ధమైన ప్రకటనలు చేసి వ్యవసాయ రంగాన్ని దెబ్బకొట్టాలని ప్రయత్నిస్తున్నది. రైతుల బతుకులను ఆగం చేసేందుకు కుట్రలు పన్నుతున్నది. ధరణిని తీసేస్తే గోస పడక తప్పదని జిల్లా రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. భూములకు రక్షణ కల్పించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్‌ను గెలిపించుకోవాలని రైతాంగం పిలుపునిస్తున్నది.

పట్వారీ వ్యవస్థ వద్దు.. కాంగ్రెస్ అసలే వద్దు..

ధరణి పోర్టల్‌తో భూములు భద్రంగా ఉన్నాయి. భూములను అమ్మడం, కొనడం క్షణాల్లో జరుగుతుంది. 'ధరణి'ని తీసేస్తామని కాంగ్రెస్ పార్టీ మాకు అసలే వద్దు.. పాత పద్ధతి లాగా పట్వారీ వ్యవస్థ వద్దేవద్దు. గతంలో పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు డబ్బులు ఉన్నోడిదే రాజ్యం అన్నట్లుగా ఉండేది. కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయం. అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన బీఆర్ఎస్ పార్టీకే రైతులమంతా మద్దతు తెలుపుతం. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం. కారుగుర్తు ఓటు వేసి కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెబుతం. 'ధరణి' పోర్టల్‌ను యథావిధిగా కొనసాగించాలి.

– సురమల్ల సుభాష్, నాగిళ్ల గ్రామం, మాడుగుల మండలం (ఆమనగల్లు)

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కటకట..

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం గోస తీసినం. పగలు కొన్ని గంటలు, రాత్రి కొన్ని గంటలు వచ్చేది. కరెంటు ఎప్పుడొస్తదోనని పడిగాపులు కాసేది. సీఎం కేసీఆర్ ఇచ్చే 24 గంటల కరెంట్‌తో సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నం. వ్యవసాయానికి మూడుగంటల కరెంట్ సరిపోతుందని మాట్లాడే రేవంత్‌రెడ్డికి వ్యవసాయం గురించి ఏం తెలుసు. గతంలో గోస పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయం. అది వచ్చేది గాదు.. సచ్చేది కాదు.. గాల్ల మాటలు ఎందుకు నమ్ముతం. అరకొర కరెంట్‌తో మళ్లీ అవస్థలు పడే ఓపిక మాకు లేదు. బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు. కారుగుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయాన్ని సాధించి పెడుతం.

– పెద్దగోల్ల మల్లయ్య, కుమ్మరిగూడ (షాబాద్)

భూముల పడావు.. వలసలే గతి

రైతుల బతుకులు ఆగం చేసేందుకే కాంగ్రెసోళ్ల ప్లాన్
కర్షక వ్యతిరేక కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు
మరోసారి బీఆర్ఎస్ పాలనే రావాలి.. నిరంతర కరెంట్
కొనసాగాలంటున్న అన్నదాతలు



3 గంటల కరెంట్‌తో ఎవుసం సాగదు

రంగారెడ్డి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో ఎకరాలకు ఎకరాల భూమి ఉన్న రైతులు పైతం 'అన్నమో రామచంద్ర' అంటూ వలసలు వెళ్లే పరిస్థితి ఉండేది. వేలాది మంది ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లతో అలాంటి భయంకర పరిస్థితులే వస్తాయని రంగారెడ్డి జిల్లా రైతాంగం ఆందోళన చెందుతున్నది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో వ్యవసాయ విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. 2014లో జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం లక్ష ఎకరాల లోపుగానే ఉండగా.. ఇప్పుడు నాలుగు లక్షల ఎకరాలకు వరకు పెరిగింది. దీని వల్ల వలసలు బంద్ అయ్యాయి. రైతులంతా సొంతూళ్లకు తిరిగి వచ్చి ఆత్మగౌరవంతో సొంత పొలాల్లో వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా బతుకుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్తును అందిస్తుండగా.. కాంగ్రెస్ నేతలు మాత్రం వ్యవసాయానికి 3 గంటల విద్యుత్తే చాలంటున్నారు. అవసరమైతే 10 హెచ్‌పీ మోటార్లను వాడాలని ఉచిత సలహా ఇస్తున్నారు. ఇదే జరిగితే జిల్లాలో రైతుల బతుకులు తలకిందులవుతాయి. కరెంటు లేక, బోర్లలో నీళ్లు లేక భూములను పడావుగా పెట్టి రైతులు వలస వెళ్లాల్సిన దుస్థితి వస్తుంది. రైతు బంధు, ధాన్యం కొనుగోళ్లు బంద్ అవుతాయి. సకాలంలో ఎరువులు, విత్తనాలు చేతికందక వ్యవసాయం దండగ అనే పరిస్థితి దాపురిస్తుంది. కాంగ్రెస్‌కు ఓటు వేసి కోరి కష్టాలు తెచ్చుకోమని జిల్లా రైతాంగం స్పష్టం చేస్తున్నది.

ఎట్ల తోస్తే అట్ల మాట్లాడుతుండు..

డీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై పెద్దగా అవగాహన లేనట్లు ఉన్నది. పూటకో మాట మాట్లాడుతున్నుడు. ఒసారి మూడు గంటల కరెంట్ అంటుడు. ఒసారి రైతులకు 10 హెచ్‌పీ మోటర్ అయితే బాగుంటది అంటుడు. రైతు బంధు ఇస్తే మద్యం తాగుతారు అని ఆయనే అంటుడు. ఇంతకు రైతులకు ఏమి చేస్తాడో చెప్పకుండా ఉట్టి గప్పాలు కొడితే ఎవ్వరు నమ్మరు. ఇటువంటి కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు. రైతులకు భరోసా కల్పించే బీఆర్ఎస్ విజయం ఖాయం. సీఎం కేసీఆర్ వెంటే రైతులంతా ఉన్నారు. కౌలుదారు చట్టమంటూ రైతులకు తాకులాటలు పెట్టే కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలను ఎవ్వరూ నమ్మరు.

– యాదయ్య, కొండన్నగూడ

ధరణి ముద్దు.. కాంగ్రెస్ వద్దు

'ధరణి'ని రద్దు చేస్తే దళారులు రాజ్యమేలుతరు. అన్నదాతల శ్రేయస్సుకు ధరణి ముద్దు.. ఈ కాంగ్రెస్ మాకొద్దు. కాంగ్రెస్ హయాంలో రైతులు గొసపడ్డరు. భూ రిజిస్ట్రేషన్ కావాలంటే తహసీల్దార్, వీఆర్‌వోలకు డబ్బులు ఇవ్వాల్సి వస్తుది. పాత పద్ధతి వస్తే మనకు తెలియకుండానే వేరే వారి పేరుపై భూమిని మార్చుకుంటరు. ప్రశాంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం రాక్షసుల పాలు కావొద్దు. కౌలుదారు చట్టంతో రైతులకు కిరికిరిలొస్తయ్. 'ధరణి'లో భూమి వివరాల ఎక్కిన తర్వాత మన వేలి ముద్ర పడితేనే వేరే వారికి రిజిస్ట్రేషన్ అవుతుంది. కాంగ్రెస్ ఓడిపోవాల్సిందే. బీఆర్ఎస్ పార్టీ గెలువాల్సింది. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం.. కారుగుర్తుకే ఓటు వేస్తం.

– మాణయ్య ,అంతప్పగూడ (శంకర్‌పల్లి)

'ధరణి'తో రిజిస్ట్రేషన్ తిప్పలు తప్పినయ్..

'ధరణి' భూ రిజిస్ట్రేషన్ తిప్పలు తప్పినయ్. కాంగ్రెస్ హయాంలో ఆఫీస్ చుట్టూ తిరిగేటోళ్లం. పట్వారీలకు పైసలియ్యకపోతే పని కాకపోయేది. సాక్షులను తీసుకుని ఆర్డీవో ఆఫీసుకు వెళ్లాలంటే డబ్బులు ఖర్చయ్యేవి. 'ధరణి' వచ్చాకే ఆ బాధలు తీరినయ్. స్లాట్ బుక్ చేసుకుని ఇచ్చిన టైంకు వెళితే పైసా ఖర్చు లేదు. అటువంటి 'ధరణి'ని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతం. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటం. కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ నాటకాలాడుతున్నది. ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్‌ను నమ్మము. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం.

– ఎల్మనేటి శ్రీనివాస్‌రెడ్డి, బ్రహ్మణపల్లి (తుర్కయాంజాల్ మున్సిపాలిటీ)

రైతుల మధ్య గొడవలు తప్పవు..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలుదారు చట్టంతో రైతుల మధ్య గొడవలు తప్పవు. 'పాత కుండల కొత్త చింతకాయ పచ్చడి' మాటలు మాట్లాడే కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతం. భూములకు భద్రత కల్పించి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటం. ధరణి పోర్టల్‌ను ఎత్తేసే కాంగ్రెసోళ్లు మాకొద్దు. గతంలో కాంగ్రెస్ పాలనలో భూములకు రక్షణ ఉండేది కాదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు రికార్డుల్లో పేర్లు రాసేటోళ్లు. 'ధరణి'ని తీసుకొచ్చిన కేసీఆరే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నం.

– వంగూరి శ్రీశైలం, రాందాసుపల్లి (ఆదిబట్ల)

మూడు గంటల కరెంట్‌తో మూడు మడులు పారవు..

మూడు గంటల కరెంట్‌తో మూడు మడులు కూడా పారవు. వ్యవసాయానికి 10 హెచ్‌పీ మోటర్లు ఎందుకు..? దానికయ్యే ఖర్చు ఎవరిస్తరు.. రేవంత్‌రెడ్డి మతి ఉండే మాట్లాడుతుండా.. బోరుబావుల్లో 500 ఫీట్ల లోతుకో వాటర్ ఉంటే తప్పా 10 హెచ్‌పీ మోటర్ అవసరం. సీఎం కేసీఆర్ నీటి ప్రాజెక్టులు కట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి ఇప్పుడు ఎక్కడ చూసినా పంద నుంచి రెండు వందల ఫీట్లలో వాటర్ పుష్కలంగా ఉన్నాయి. 24 గంటలు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేస్తం.

– బత్తుల వీరారెడ్డి, చింతపల్లిగూడ, (ఆదిబట్ల)

ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్..

వ్యవసాయానికి 3, 5 హెచ్‌పీ మోటర్లనే ఎక్కువగా వాడుతారు. 10 హెచ్‌పీ మోటర్లతో (ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడి ఎక్కడికక్కడ (ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. లో ఓల్టేజీ సమస్యతో మోటర్లు రిపేరుకొస్తయి. మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెప్పడం అవగాహన లేనోళ్లు అనే మాటలు. రేవంత్‌రెడ్డికి ఎద్దు ఎరకనా.. ఎవుసం ఎరుకనా.. ఏం మాటాడుతుండో అర్థం కాదు. ఇటువంటి పిచ్చోళ్ల చేతిలో రాష్ట్రాన్ని ఎలా పెడుతం. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని ఓడించి తీరుతం. రైతులంతా బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నారు. సీఎం కేసీఆర్‌కు జైకొడుతున్నారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తం. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం.

– కొండ్రు మల్లేశ్, బ్రహ్మణపల్లి (తుర్కయాంజాల్ మున్సిపాలిటీ)

ఇదివరకు పడరాని పాట్లు పడ్డం..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూ రిజిస్ట్రేషన్లు, సవరణలు ఉంటే పడరాని పాట్లు పడ్డం. భూములు అమ్ముకున్నా, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్‌కు తిరిగి తిరిగి అవస్థ పడేది. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 'ధరణి' అమలు కావడంతో దళారుల దరిద్రం పోయింది. గంటలోపే రిజిస్ట్రేషన్ అవుతున్నది. వెంటనే మ్యుటేషన్ అవుతున్నది. ఇదివరకు పేరేమన్నా మారిందేమోనని టెన్షన్‌గా ఉండేది. ఇప్పుడు పట్టాదారు వేలిముద్ర వేస్తేనే పేరు మారుతది. ఓడిపోయే కాంగ్రెస్ నాయకుల మాటలు ఎవ్వరూ వినరు. ఓట్లప్పుడే కాంగ్రెసోళ్లకు రైతులు గుర్తుకొస్తరా..? అప్పుడు కాంగ్రెస్ హయాంలోనే ఆగమైనము కదా.. ధరణిని తీసుకొచ్చిన సీఎం కేసీఆర్ వెంటే ఉంటం. కారుగుర్తుకే ఓటు వేస్తం.

– మాద్గుల అంజిరెడ్డి, ఆరుట్ల(మంచాల)

'ధరణి'తో భూములు భద్రం

'ధరణి'తో భూములు భద్రంగా ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలో భూముల వివరాలు తెలుసుకోవాలన్నా రోజుల కొద్దీ తిరుగాల్సి వచ్చేది. పట్వారీలు నిద్రమత్తులో ఎవరి సర్వే నంబర్ మీద ఎవరి పేరు రాస్తారో తెలువని పరిస్థితి. ఇప్పుడు ఫోన్‌లోని యాప్ ఓపెన్ చేసి భూమికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామంటున్న కాంగ్రెస్‌ను ఓడిస్తం. బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు. కారుగురుకే ఓటు వేస్తం.

– చేగూరి మహేశ్ (కడ్తాల్)

కౌలుదారు చట్టంతో కిరికిరిలు తప్పవు..

కాంగ్రెస్ హయాంలో కౌలుదారు చట్టంతో రైతులు కష్టాలు పడ్డరు. మళ్లీ కాంగ్రెస్‌కు అధికారమిస్తే రైతులకు కిరికిరిలు తప్పవు. కౌలుదారు చట్టం తీసుకొస్తే పట్టా ఉన్న రైతుతో పాటు కౌలు రైతు పేరునూ రికార్డుల్లోకి ఎక్కిస్తరు. దీంతో ఇద్దరి మధ్య గొడవలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పట్టాదారులెవరూ కౌలుకు ఇవ్వడానికి ముందుకు రారు. వాళ్ల పొట్టకొట్టేలా కాంగ్రెస్ తీరు ఉన్నది. ఇటువంటి చెత్త చట్టం తీసుకురావాలనుకుంటున్న అధికారంలోకి రానియ్యకుండా రైతులందరూ కలిసి కట్టుగా ఉండి ఓడిస్తం. 'ధరణి'తో భూమిపై సర్వ హక్కులు కల్పించిన బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తం.

– నత్తి కృష్ణారెడ్డి (చేవెళ్లటౌన్)

కరెంట్ కోతల కాంగ్రెస్‌తో రైతుకు కన్నీరే..

అరకొర కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు కన్నీరే మిగులుతది. వ్యవసాయానికి 5 హెచ్‌పీ మోటరు బదులు 10 హెచ్‌పీ మోటరు పెట్టాలనే కాంగ్రెస్‌ను బొందపెట్టాలె. రైతులు వ్యవసాయం మానుకొని మళ్లీ వలసలు పోయే కాలం వస్తది. కాంగ్రెస్ పార్టీ ఓడించాల్సిందే. నిరంతరం కరెంట్‌నిచ్చే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాల్సిందే. ప్రస్తుతం వ్యవసాయం పండుగలా సాగుతున్నది. మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తే గతంలో ఎదురైన కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయి. 3 గంటల కరెంట్‌తో పంటలు పండించలేం, కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మడానికి మేమేం తిక్కోళ్లొళ్లం కాదు. మా బతుకులు బాగు చేసిన సీఎం కేసీఆర్ వెంటే రైతులందరం ఉంటం. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటం.

– నేనావత్ దేశ్య, సాకిబండతండా (ఆమనగల్లు మున్సిపాలిటీ)

కాంగ్రెసోళ్లను నమ్మితే ఆగమైతం

సీఎం కేసీఆర్ అందిస్తున్న ఉచిత కరెంట్‌తో మంచిగా పంటలు పండించుకుంటున్నం. 3 గంటల కరెంట్‌తో ఎకరం పొలం కూడా తడవదని. కాంగ్రెసోళ్లని నమ్మితే ఆగమైతం.. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వచ్చేదో? ఎప్పుడు పోయేదో తెలువకుండే. పొలాలకు మాపేటాల వదిలే కరెంట్ కోసం కండ్లు కాసేలా ఎదురుచూసేవాళ్లం. రైతులు మంచిగా బతుకుతుంటే కాంగ్రెస్ నాయకులు ఓర్సుకోలేరు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుంది. రైతులను కంటికి రెప్పాల కాపాడుతున్న సీఎం కేసీఆర్‌కే నా మద్దతు.

– గాజుల జైపాలిరెడ్డి (కడ్తాల్)

కాంగ్రెసొస్తే చీకటి రాత్రులు తప్పవు..

కాంగ్రెస్ పాలనలో ఎన్నో చీకటి రాత్రులు చూశాం. మళ్లీ వస్తే ఆ బాధలు తప్పవు. కరెంటు ఎప్పుడొస్తదోనని రాత్రిళ్లు బావుల కాడ పడుకునేటోళ్లం. 3 గంటల కరెంట్‌తో ఎవుసం ఎండిపోట్టే. పొలం పారక మళ్లీ కష్టాలపాలవుతం. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకే ఓటు వేస్తం. వ్యవసాయాన్ని చిన్నచూపు చూసే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తం. కాంగ్రెస్ మాయ మాటలను నమ్మే రోజులు పోయాయి. రైతులను రాజు చేసిన సీఎం కేసీఆర్ వెంటే ఉంటం.

– మల్లెల నర్సింహం, ఇంజాపూర్ (తుర్కయాంజాల్ మున్సిపాలిటీ)

రికార్డుల్లో భూములు ఉండకపోయేది..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. భూ రికార్డుల్లో భూములు ఉండకపోయేవి. ఎన్నో భూములు కబ్జాకు గురయ్యేవి. పట్టాదారు కాలంలో పేరు మారి ఇబ్బందులు పడేవారు. రైతులు అయోమయానికి గురై ఆఫీసర్ల చుట్టూ తిరిగేటోళ్లు. పైసల ఖర్చుతో పాటు సమయం వృథా అయ్యేది. 'ధరణి' వచ్చాకే సమస్యలు లేకుండా పోయాయి. రైతుల సంక్షేమం కోసం ఆలోచించే బీఆర్ఎస్ పార్టే మళ్లీ గెలువాలి. కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెడుతం.

– శ్రీరంగాపురం కుమార్, లక్ష్మారావుగూడ (షాబాద్)

రైతులను ఇబ్బంది పెట్టే కాంగ్రెస్‌కు ఓటెయ్యం..

కౌలుదారు చట్టం తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయం. 'ధరణి'తో రైతుల భూ సమస్యలు తీరినయ్. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సులువుగా అవుతున్నాయి. ఏడాదికి రెండుసార్లు పెట్టుబడి సాయం అందుతున్నది. 'ధరణి'ని తీసేసి అనుభవదారు కాలం, కాస్తుకాలం అంటూ మళ్లీ సమస్యలు మొదటికొస్తాయి. రైతుబంధు, రైతుబీమా, నల్లిడీప్లు ఎరువులు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించుకుంటం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమే. కాంగ్రెసోళ్ల బట్టేబాజి మాటలు మేమం నమ్మం. రైతుల క్షేమం కోరే బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు కావాలి.

– శ్రీనివాస్, తంగడిపల్లి గ్రామం (చేవెళ్ల రూరల్)

'ధరణి'తోనే రైతులకు భరోసా..

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు భరోసా ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది అన్నట్లుగా భూముల పరిస్థితి ఉండేది. వ పట్వారీ వ్యవస్థ మళ్లీ వస్తే రైతులకు గోస తప్పదు. భూ సమస్యల కథ మొదటికొస్తది. బీఆర్‌వోలు, ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కాక గోస పడాల్సి వస్తది. గతంలో ఉన్నట్లు లొల్లులు, పంచాయితీలు వస్తయ్. రైతులు బాగు కోరే సీఎం కేసీఆర్ వెంటే ఉంటం.

– జోగిరెడ్డి, నందివనపర్తి (యాచారం)

కాంగ్రెస్ హయాంలో నిత్యం ఇబ్బందులే..

కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో నిత్యం ఇబ్బందులు పేడేటోళ్లం. ఇప్పుడు 3 గంటల కరెంట్ ఇస్తామని చెబుతుండ్రు. మూడు గంటల కరెంట్‌తో ఏ మూలన్నా పారుతదా.. ? ఎవుసం గురించి తెలిసే మాట్లాడుతున్నరా..! ఇటువంటి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే డబ్బులు ఇస్తారా..! అప్పుతెచ్చి పెట్టుకుని, మళ్లీ ఆత్మహత్యలు చేసుకోవాలా.. రైతుల కోసం నిరంతరం ఆలోచించే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు. కారుగుర్తుకు ఓటేసి, మళ్లీ కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా చేసుకుంటం.

– మద్దల జంగయ్య (చేవెళ్లటౌన్)

రైతుల బతుకులు ఆగం చేసిందే కాంగ్రెస్..

గత ఉమ్మడి పాలనలో రైతులను ఆగం చేసింది కాంగ్రెస్. వ్యవసాయానికి సరైన విద్యుత్ అందించకుండా, ఎరువుల కొరత ఇలా ఎన్నో సమస్యలతో రైతులు ఇబ్బందులకు గురి చేసింది. తెలంగాణ వచ్చాకే రైతుల దశ మారింది. 24గంటల విద్యుత్‌తో పాటు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు ఇస్తున్నది. కాంగ్రెస్‌కు ఓటు వేయం. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం. కారుగుర్తుకు ఓటు వేసి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తం.

– రాఘవేందర్, సోలిపూర్ గ్రామం (షాద్‌నగర్‌టౌన్)

కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలు తప్పవు..

కాంగ్రెసోళ్లను నమ్మితే మళ్లీ రైతులకు కష్టాలు తప్పవు. సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్ ఇస్తున్నడు. మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ మాకెందుకు.. 10 హెచ్‌పీ మోటరంటే పైసలు ఏడతేవాలె. టెన్ హెచ్పీ మోటర్లు పెడితే బావుల్లోని నీళ్లు రెండు గంటల్లో ఖాళీ అవుతాయి. ఇప్పుడిప్పుడే రైతులు ఆర్థికంగా బాగుపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ వాళ్లు మాయమాటలతో మోసం చేస్తున్నారు. రైతులతో చెలగాటమాడుతున్నరు. వారిని నమ్మం. మళ్లా బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటం.

– కందిమల్ల శ్రీనివాస్‌రెడ్డి జాపాల (మంచాల)